


శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## జిల్లాలో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక



**నెల్లూరు అర్బన్, జులూ 14, ప్రభాతవార్త** ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసం ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు తమ సమస్యలపై అర్జీలను అందజేసిన తమ సమస్యలను పరిష్కారం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో నిర్వీర్యమైన సాగునీటి రంగం : ఇరిగేషన్ మంత్రి



**ఆత మ్మకూరు,జులై14,ప్రభాతవార్త :** వైఎస్‌జగన్మోహ న్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న గతప్రభుత్వ హయాం లో రాష్ట్రంలో సాగునీటి రంగం నిర్వీర్యమైందని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖామంత్రి నిమ్మల రా మానాయుడు పేర్కొన్నారు. నెల్లూరు జిల్లాకు చెం దిన మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొం గూరు నారాయణ, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి , స్థానిక ఎమ్మెల్యేలు కలిసి ఆదివారం ఆయన సోమశిల జలాశయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రామానాయుడు మాట్లాడారు. 2014-19 తొలి నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో 7లక్షల కోట్ల రూపాయలు రాష్ట్ర బడ్జెట్‌గా ఉండేద న్నారు. అలాంటి సమయాల్లో రాష్ట్రఇరిగేషన్ రంగానికి 80వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించారన్నారు. గత జగనో మ్మహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో 12లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ఉం డగా సాగునీటి రంగానికి , జలాశయాల పునర్నిర్మా ణాలకు కేవలం 30వేల కోట్ల రూపాయలను మాత్ర మే కేటాయించడంతో సాగునీటి రంగం పట్ల జగన్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి తేటతెల్లమవుతుంద న్నారు. 12లక్షల కోట్ల రూపాయలు అప్పుగా ఉన్న ప్రస్తుత రాష్ట్రంలో తమకు గుదిబండగా మారింద న్నారు. అభివృద్ధి పనులు చేపట్టడానికి ఈ అప్పు తీవ్ర అవరోధంగా నిలిచిందని రామానాయుడు పేర్కొన్నారు. 2021 తుఫాన్ మూలంగా వరద బీభత్సంతో నెల్లూరుజిల్లా జలవరప్రసాధినిగా ఉన్న సోమశిల ప్రాజెక్ట్ ఆఫ్రాన్, రక్షణ గోడలు దెబ్బతిని జలాశయ ఉనికి ప్రశ్నార్ధకంగా మారిందన్నారు. ఆఫ్రాన్ నిర్మాణాన్ని పూర్తిచేయకపోవడంతో డ్యామ్ కొట్టుకుపోయే పరిస్థితి నేడు ఏర్పడి ఉందన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో సోమశిల జలాశ యానికి దెబ్బతిన్న పనుల పునర్నిర్మాణంలో చర్యలు తీసుకొనకపోవడంతో నేడు ఈ జలాశయానికి ప్రమాదగంటికలు తీవ్రంగా ఉన్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగాన్ని తాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యతాంశంగా తీసుకున్నారన్నారు. అందులో భాగంగానే సోమశిల జలాశయానికి మహర్దశ రానున్నదన్నారు. సోమశిల ప్రాజెక్ట్‌కు సంబంధించి దెబ్బతిన్న ఆఫ్రాన్ నిర్మాణాన్ని తక్షణమే పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి 60రోజుల్లో సోమశిల జలాశయ ఆఫ్రాన్ నిర్మాణాన్ని పూర్తిచేస్తామన్నారు. ఈనిర్మాణ పనులను చేస్తున్న ఏజెన్సీని ప్రతిదినము పని లక్ష్యాన్ని నిర్దేశించి సంబంధిత శాఖ ద్వారా పర్యవేక్షిస్తామన్నారు. సోమశిల జలాశయానికి సంబంధించిన హైలెవల్ కెనాల్ పనులకు సంబంధించి 2014-19 సమయంలో 66శాతం పనులు జరిగాయన్నారు. 2019నుంచి2024వరకు 4శాతం పనులు మాత్రమే జరిగాయన్నారు. రానున్న రోజుల్లో హైలెవల్ కెనాల్ ఫేస్-1, ఫేస్-2 పనులను జిల్లా మంత్రుల సహకారంతో వేగవంతం చేస్తామన్నారు. జగన్ ప్రభుత్వం డ్యామ్ రూఫ్స్, షట్టర్లు, గేట్లు మరమ్మత్తులు కూడా చేపట్టక పోవడం అత్యంత దారుణమన్నారు. వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో జిల్లాకు చెందిన మంత్రి ఇరిగేషన్ మంత్రిగా ఉన్న అనిల్‌కుమార్ యాదవ్ జిల్లా రైతాంగానికి ఆయువుపట్టుగా ఉన్న సోమశిల జలాశయం పట్ల శ్రద్ధ చూపకపోవడం దారుణమన్నారు. సోమశిల జలాశయానికి సంబంధించి కొన్ని నిర్మాణ పనుల్లో గుత్తేదారులు పనులు చేయకుండానే దొంగబిల్లులు పెట్టుకున్నారని రైతుసంఘాలు , ప్రజా ప్రతినిధులు , సాగునీటి సంఘాల చైర్మెన్‌లు గత ప్రభుత్వానికి పెద్ద సంఖ్యలో ఫిర్యాదు చేశారన్నారు. ఆ ఫిర్యాదులన్ని బుట్టదాఖలయ్యాయన్నారు. తమ ప్రభుత్వం ఆ ఫిర్యాదులను శాఖాపరంగా పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఆగుత్తేదారులపై చర్యలు తీసుకుంటామని రామానాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎన్.ఆనంద్, ఇరిగేషన్ ఎస్.ఇ కృష్ణమోహన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, జిల్లా కు చెందిన టిడిపి నాయకులు , నియోజకవర్గ పరిధిలోని ఎన్‌డిఎ కూటమి ప్రజాప్రతినిధులు,నాయకులు, రైతు నాయకులు,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యవసాయంలో సాయం లేకుండా చేసిన జగన్ ప్రభుత్వం



**కండలేరుడ్యాం(రాపూరు), జూలై14ప్రభాతవార్త** వ్యవసాయంలో రైతుకు సాయం లేకుండా చేసిన ప్రభుత్వం గత జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వమని రాష్ట జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆదివారం ఆయన సోమశిల..కండలేరు జళాశాయాలనుజిల్లా మంత్రులు మున్సిపల్ శాఖా మంత్రి డాక్టర్ పోంగూరు నారాయణ, దేవదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లాలోని శాసనసభ్యులు,పార్లమెంట్ సభ్యులతో కలసి పరిశీలించారు. అనంతరం కండలేరు అతిధిగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం వ్యవసాయంలో సాయం లేకుండా డెల్టా ప్రాంతంలో కూడా పంట పండించలేము, అని క్రాప్ హాలిడే ప్రకటించిన ఘనత గత 5 సంవత్సరాలలో రైతుదగా పాలన సాగిందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాస్టంలో ఎ ఒక్క రైతు కూడా సాగునీరు అందకూండాఇబ్బంది పడకుండా చూడాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. జగన్ పాలనలో జరిగిన 5 సంవత్సరాలలో జరిగిన విద్వాంసాన్ని గాడిలో పేట్టేందుకు తాము కృషి చేస్తున్నామన్నారు.సోమశిల,కండలేరు జళాశయంలోలు పరిశీలించడంజరిగిందన్నారు. సోమశిల ప్రాజెక్ట్, పైన వున్న అన్నమయ్య ప్రాజెక్ట్ కోట్టుకుపోతే దాని పనులు ఇప్పటి వరకు పూర్తి చేయకపోవడం దారుణమన్నారు. జగన్ విద్వంసం ఎక్కడో వున్న అమరావతిలోనో లేక పోలవరంలోనో కాకనెల్లూరు జిల్లా ప్రాజెక్టలలో కూడా జరిగిందన్నారు. ఫ్లడ్ మేనేజ్‌మెంట్ చేసే పరిస్థితి లేక అన్నమయ్య ఆనకట్ట కోట్టుకుపోవడం దాని ప్రభావం సోమశిలపై పడి డ్యాం ఆఫ్రాన్ కోట్టుకుపోయిందన్నారు.దానిని వెంటనే మరమత్తులు చేయించకుంటే జళాశయానికే ప్రమదాం వుందని నిపుణులు హెచ్చరించినప్పటికి అప్పటి జిల్లా నిటి పారుదల శాఖ మంత్రిగా వున్న వ్యక్తి కాని, తరువాత జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా వున్న నీటి పారుదల శాఖ మంత్రి కాని 2021 నుండిఇప్పటి వరకు పనులు చేయకుండా ప్రజల ప్రాణాల పట్ల కూడ వారికి విలువలేకుండా చేసారన్నా రు.సోమశిలలో వున్న గేట్ల రోప్‌లు తుప్పు పట్టి వాటిని కదిలిస్తే అవి విరిగిపోయేలా వున్నాయన్నారు. వాటిని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విన్నపాన్ని పరిశీలించి వాటి నిర్మాణానికి రూ.80 కోట్లు అవసరం అని గుర్తించామని,రోప్‌ల మరమత్తులకు. రూ. 2.50 కోట్లు అవసరమని చెప్పడంతో వెంటనే జళాశయం భద్రత దృష్యా ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెల్లి ఆ పనులు త్వరితగతిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.కండలేరు డ్యాంకు సంబందించి మట్టి కట్టకు జారిన మట్టిని వేసేందుకు రూ.16 కోట్లతో పనులు చేపట్టేందుకుప్రతిపాధనలు అత్యవసర పనులు కింద పూర్తి చేస్తామన్నారు. ప్రతి నిటి బోట్టును వడిసి పట్టి వాటిని రైతుల భూములకు అందిస్తామన్నారు. రూ.75 కోట్లతో సిల్ట్ తోలగించేలా చర్యలు తీసుకుంటమన్నారు. అన్ని కెనాల్‌ను పూర్తి చేస్తామన్నారు. హైలెవల్ కెనాల్ పనులు కూడా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.లస్కర్‌లకు 3 సంవత్సరాలుగా అందని జీతాలను అందించేలా చర్యలు తీసుకోని వారిని తిరిగి విధులలోకి తీసుకుంటామన్నారు. ముంపు గ్రామాల ప్రజల త్యాగాలతో వచ్చిన ప్రాజెక్టల కోసం త్యాగం చేసిన వారికివారి వినతులను రాబోయే రోజులలో న్యాయం చేస్తామన్నారు. జిల్లా రైతాంగం సమస్యలు తీర్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో,జిల్లా మంత్రి పోంగూరు నారాయణ పిలుపు మేరకు సోమశిల, కండలేరు జళాశాయాలను పరిశీలించిన నిమ్మల రామానాయుడుఇక్కడ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారన్నారు. రైతులు పడుతున్న భాదలను ఆయన గుర్తించారన్నారు.ఆయన అధికారులతో సమీక్షించి ప్రాజెక్టల భద్రతకు ఆదేశాలు ఇచ్చారన్నారు. ప్రతి సెంటు భూమికి సాగునీరుఅందించ డమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు.

నెల్లూరును స్మార్ట్ సిటీగా మారుస్తామని రాష్ట పుర పాలక శాఖా మంత్రి డాక్టర్ పోంగూరు నారాయణ తెలిపారు.ఇందులో బాగంగా నెల్లూరులో వున్న పంట కాలువలను సర్వే చేయించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమీక్షలోజిల్లా కలెక్టర్ ఆనంద్,నెల్లూరుయంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వెంకటగిరి ,సర్వేపల్లి, ఉదయగిరి, గూడూరు,సూళ్ళూరుపేట, సత్యవేడు యంఎల్‌ఎలు కురుగోండ్ల రామకృష్ణ,సోమరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాకర్ల సురేష్,పాశం సునీల్ కుమార్, నెలవల విజయ,ఆదిమూలం,జిల్లా టిడిపి ఆధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, నాయకులు కొండేపి గంగాప్రసాద్,చెన్ను తిరిపాల్‌రెడ్డి,దందోలు వెంకటేశ్వర రెడ్డి, కోండ్లపూడి రాఘవ రెడ్డి, పచ్చిగళ్ల రత్నం, నువ్వుల శివరామకృష్ణ,నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి,చెన్ను బాస్కర రెడ్డి,మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, చెన్ను పెంచల రెడ్డి ,ఆర్‌డిఓ మలోలా,తెలుగుగంగ చీఫ్ఇంజనీర్ కె.రాంగోపాల్ ఎస్ఇ యం.వి రమణా రెడ్డి, ఇఇలు పి.విజయ కుమార్ రెడ్డి, సత్యప్రసాద్,శ్రీనివాసులు,అనీల్ రెడ్డి, రాధాకృష్ణ మూర్తి, డిఇఇ యం.విజయ రామి రెడ్డి, ఎఇఇ తిరుమలయ్య,రాపూరు తహశిల్దార్ వెంకట స్వామి,పలువురు డిఇలు,ఎఇలు,వివిధశాఖల అధికారులు జిల్లాలోని టిడిపి నాయకులు పాల్గోన్నారు.

## సోమశిల జలాశయాన్ని సందర్శించిన మంత్రులు





**ఆత్మకూరు, జులై14,ప్రభాతవార్త :** అనంతసాగరం మండలంలోని సోమశిల జలాశయాన్ని ఆదివారం రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడుతో కూడిన మంత్రుల బృందం క్షేత్ర స్థాయి పరిశీలన జరిపారు.జిల్లాకు చెందిన మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జిల్లాకు చెందిన శాసనసభ్యులు సోమశిల, కండలేరు జలాశయ అధికారులతో కూడిన బృందం ఈ పరిశీలన జరిపారు. ఈసందర్భంగా సోమశిలలోని అతిథిభవనంలో ముందుగా మంత్రుల బృందం అధికారులతో సమావేశమయ్యారు. సోమశిల ఆఫ్రాన్ రక్షణగోడ నిర్మాణ పనులు, మర్మత్తులకు గురైన క్రస్ట్ గేట్లు తదితరాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం సోమశిల జలాశయంలోని ముందు భాగాన ఉన్న ఆఫ్రాన్ రక్షణ గోడ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. జలాశయానికి సంబంధించి చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గురించి అసంపూర్తి గా ఉన్న పనుల వివరాల గురించి తెలుసుకున్నారు. సోమశిల జలాశయ స్థితిగతులను , పెండింగ్ పనుల వివరాలను అధికారులు మంత్రులకు వివరించారు. అనంతరం సోమేశ్వరాలయానికి చేరుకున్నారు. 2021లో వచ్చిన వరదల వలన కొట్టుకుపోయిన సోమశిల ఆలయ ప్రాంతాన్ని పరిశీలించారు. పునర్నిర్మాణానికి చేపట్టాల్సిన చర్యలపై మంత్రులు అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా జలాశయం వద్ద ఏర్పాటు చేసిన రివ్యూ ద్వారా చార్ట్ ఆధారంగా సోమశిల జలాశయ అధికారులు ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివరాలన్నింటిని ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడుకు వివరించారు. ఈకార్యక్రమంలో జిల్లాకు చెందిన సర్వేపల్లి, ఉదయగిరి, కావలి, గూడూరు, సూళ్ళూరుపేట, కందుకూరు శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కాకర్ల సురేష్, కావ్య కృష్ణారెడ్డి , పాశం సునీల్ , నెలవల విజయశ్రీ, ఉట్లూరి నాగేశ్వరరావ్ , సోమశిల, కండలేరు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## రామానాయుడుని కలిసిన మంత్రులు, ఎమ్మెల్యేలు



నెల్లూరు, జులై 13, ప్రభాతవార్త - వైద్యం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర జలవనురుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని నెల్లూరు ఆర్‌అండ్‌బి అతిధి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి , పొంగూరు నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దగ్గుమాటి కృష్ణారెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్ నిమ్మలకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో ఘనంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సన్మానించారు.

## ముళ్ల పొదలలో కనిగిరి రిజర్వాయర్

### పొంచి ఉన్న ప్రమాదం

### తాత్కాలికంగా అయిన మరమ్మత్తులు చేయించండి మంత్రిగారు!


**బుచ్చి జులై 14 ప్రభాతవార్త** కోవూరు డెల్టాకు వరప్రసాదిని అయిన కనిగిరి రిజర్వాయర్ ప్రమాదాల అంచున వుంది.దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్ శాఖా



మంత్రి స్పందించి వర్షాకాలం రాకముందే కనిగిరి రిజర్వాయర్ మరమ్మత్తులు చేయించాలని రైతులు కోరుతున్నారు. రిజర్వాయర్‌కి సంబంధించి అనేక షట్టర్లకు లీకులు ఉన్నాయి.క్రష్ట్‌గేట్లు ( ముంబాయి కలుజులు) ముళ్ళ పొదల మద్య దీనంగా కనిపిస్తుంది.సుమారు 6 సంవత్సరాల క్రితం క్రష్ట్‌గేట్లకు ఆయిల్ వేసి రంగులు వేశారు.తరువాత దానిని పట్టించుకున్న నాదుడు లేడు అన్న విమర్శలు ఉన్నాయి. రిజర్వాయర్‌కి వరద నీరు ఎక్కువ అయిన సమయంలో ఈ వరద గేట్లు ఎత్తి రిజర్వాయర్ నుండి నీటి విడుదల చేస్తారు. ఒకవేళ రిజర్వాయర్ నిండిన సమయంలో షట్టర్లు పనిచేయకపోతే పెద్ద ప్రమాదం పొంచి ఉంది. అలాగే కనిగిరి రిజర్వాయర్ కట్ట ( ముంబాయి రహదారిపక్కన) పూర్తి స్దాయిలో పెద్దపెద్ద ముళ్ళ పొదలతో కట్టలోకి వేళ్ళు చోచ్చుకొని పోయి ఉన్నాయి. రాబోయేది వర్షాకాలం ఏమాత్రం కట్ట దిబ్బ తింటే కోవూరు డెల్టా కు సాగునీరు ప్రశ్నార్థకం అవుతుంది. కొన్ని ఊర్లు మునిపో తాయి. ఇరిగేషన్ శాఖ మంత్రి స్పందించి కనిగిరి రిజర్వాయర్‌కి యుద్దప్రాతిపాదికన నిధులు మంజూరు చేయించి జంగిల్ క్లీరెన్స్ చేయించి,షట్టర్ల మరమ్మతులు చేయించ కుంటే ప్రమాదం తప్పదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## అధ్వానస్దితిలో కావలి కాలువ

బిట్రగుంట, జులై 14 ప్రభాతవార్త : కావలి నియోజకవర్గానికి వర ప్రసాది అయిన సాగునీరు అందించే కావలి కాలువపై ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి పెట్టాలని రైతాంగం విజ్ఞప్తి చేస్తున్నారు. సోమశిల ప్రాజెక్టులో జలాలు పుష్కలంగా వున్న తరుణంలో సంగం బ్యారేజి నుండి కావలి కాలువకు సాగునీరు విడుదల చేసినా మట్టి, పూడికతో పాటు జమ్ము, పిచ్చిగడ్డి, కంప చెట్లతో నిండివుండటంతో సోమశిల జలాలు చివరి ఆయకట్టు వరకు అందడం లేదని ఆవేదన చెందుతున్నారు. దీంతో ఎస్వీపియం ఛానల్ నుండి చినక్రాక



వరకు రైతులు ఇబ్బందులు వర్ణణాతీతంగా వున్నాయి. తక్షణమే దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## రాష్ట్ర వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీల ఆత్మీయ సమావేశం



**నెల్లూరు కార్పొరేషన్,జులై 14,ప్రభాతవార్త:** ఆంధ్ర ప్రదేశ్ వార్డు సచివాలయ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీల రాష్ట్ర స్థాయి ఆత్మీయ సమావేశం నెల్లూరు కార్పొరేషన్ అడ్మిన్ల వారి ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని,రామ్మూర్తి నగర్,వారాహి కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశంలో రాష్ట్ర స్థాయి అడ్మిన్ ఉద్యోగ సంఘ నాయకులు అడ్మిన్ సెక్రటరీల నాయకులు సతీష్ రెడ్డి.బాలరాజు, పాండు,ఇతర జిల్లాల అడ్మిన్ సెక్రటరీల నాయకులు పుట్టా రావు,రామకృష్ణ,చైతన్య,ఆశదీప్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిపాలనలో గత 4 సంవత్సరాలలో ఎన్నో రకాల సర్వీసులు అందించడంలో వార్డు అడ్మిస్ట్రేటివ్ సెక్రటరీలు కీలకంగా వ్యవహరిస్తున్నామని,వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీల సేవలను ప్రభుత్వం వారు గుర్తించి అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలకు జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించాలని ఈ రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో కోరారు.ఈ కార్యక్రమానికి వివిధజిల్లాల నుండి పరిపాలన కార్యదర్శి లు,శేషుబాబు,రవి ,చిట్టి బాబు, రాజు,సురేష్, కొండలరావు ,ఘూస్సి,కరిముల్ల, దీపిక, సంధ్యలు,తదితరులు పాల్గొన్నారు.అనంతరం రాష్ట్ర స్థాయి అసోసియేషన్ కు ఆడహక్ కమిటీని ఎన్నుకున్నారు.వీరిలో రాష్ట్ర అధ్యక్షులుగా ఒర్సు రామకృష్ణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సీతా రామ చైతన్యంతో పాటు మరి కొంత మంది ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

## వైభవంగా రొట్టెల పండుగ ఉత్సవ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం



**నెల్లూరు టౌన్, జులై 14, ప్రభాతవార్త** రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన నెల్లూరు దర్గామిట్ట బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ ఉత్సవ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం రాత్రి వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ చైర్మన్‌గా ఖాదర్ భాషా, మరో 70మందితో ప్రమాణ స్వీకారం చేశారు. అందరి సమన్వయంతో పని చేసి రొట్టెల పండుగను విజయవంతం చేయాలని మంత్రులు ఆనం, పొంగూరు కోరారు. టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం మహోత్సవానికి హాజరైన మంత్రులకు దర్గా కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ముందుగా రొట్టెల పండుగ గోడపత్రికలను ఆవిష్కరించారు. 70 మంది దర్గా కమిటీ సభ్యులచే మంత్రులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనా రాయణరెడ్డిలు మాట్లాడుతూ అందరూ సమన్వయంతో పని చేసి ఈనెల 17వ తేదీ నుండి ప్రారంభమై 21వ తేదీ వరకు ఐదు రోజులు పాటు జరిగే రొట్టుల పండుగను విజయవంతం చేయాలని సూచించారు. పండుగకి లక్షలాది మందిగా వచ్చే భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్గా కమిటీతో పాటు జిల్లా యంత్రాంగం, పోలీసు అధికారులు, కార్పొరేషన్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది ఏర్పాట్లు చేయాలని మంత్రులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, పఠాన్ సాబీర్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, సయ్యద్ సమీ, ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ దీపాల కాంతులతో

## కళకళలాడుతున్న

# బారాషహీద్ దర్గా





**నెల్లూరు టౌన్, జులై 14, ప్రభాతవార్త :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రాష్ట్ర పండుగగా పేరొందిన నెల్లూరు దర్గా మిట్ట బారాషహీద్ దర్గా విద్యుత్ దీపాల కాంతులతో కళకళలాడుతోంది. రొట్టెల పండుగ ముందుగానే వచ్చేసిందా అన్నట్లు బారా షహీద్ దర్గా ప్రాంగణం, స్వర్ణాల చెరువు భక్తులతో కళకళాడుతున్న దృశ్యాలు ఆదివారం కనిపించాయి. అధికారికంగా రొట్టెల పండుగ ఈనెల 17వ తేదీ నుంచి ప్రారంభమై 21వ తేదీ వరకు ఐదు రోజులు పాటు వైభవంగా జరగనుంది. అయితే అన్ని హంగులతో దర్గా, స్వర్ణాల చెరువు ప్రాంగణాలు రంగురంగుల విద్యుత్ దీపాలతో ఎంతో శోభాయామానంగా భక్తులకు, పర్యాటకులకు కనువిందు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో శనివాం నాటి నుంచే పలువురు భక్తులు తమ కోర్కెలు సాధన కోసం రొట్టులను వదిలేందుకు రావడం గతంలో కోరికలు తీరేందుకు స్వీకరించిన రొట్టెలను కోరికలు తీరిన అనంతరం వదిలేందుకు మరి కొందరు రావడం ప్రారంభమైంది. ఆదివారం స్వర్ణాల చెరువులో రొట్టెల వదిలే భక్తులు స్వీకరించే భక్తులతో కళకళాలాడే దృశ్యాలు కనిపించాయి. దీంతో పండుగ ముందుగానే వచ్చేసిందా అనిపిస్తోంది. జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, నెల్లూరు గ్రామీణ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సంయుక్తంగా ఇప్పటికే వివిధ శాఖల అధికారులతో, ముస్లిం మత పెద్దలతో సమావేశమై రొట్టెల పండుగ అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అందుకు తగిన ఏర్పాట్లపై చర్చ నిర్వహించారు. బారాషహీద్ దర్గా ప్రాంగణంలో భక్తుల సౌకర్యం కోసం అన్ని వసతులను నెల్లూరు గ్రామీణ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధ్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, ప్రత్యేక శ్రద్ద వహిస్తూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటులు ముమ్మరం చేయడంతో రొట్టెల పండుగకు ముస్తాబైంది. దర్గా ప్రాంగణంలో ఇప్పటికే వివిధ రకాల వినోద వస్తువుల విక్రయ దుకాణాలు, పూజా సామాగ్రి దుకాణాలు, తిరునాళ్లలో మైపరిపించే వివిధ రకాల స్టాల్స్, ఆట వస్తువులు వెలిశాయి. రెండు రోజులుగా రాత్రుల్లో చూడ ముచ్చటగా బారాషహీద్ దర్గా విద్యుత్ కాంతులతో కళకళలాడుతోంది.

















































ఫోటోలు : నంద మాల్యాద్రి

## 3కె రన్ గోడ పత్రిక ఆవిష్కరణ



**బిట్రగుంట, జులై 14 ప్రభాతవార్త** బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 2న నిర్వహించనున్న 3కె రన్ పరుగు పోటీకి సంబంధించి గోడ పత్రికను ఆదివారం వాకర్స్ గ్రౌండ్‌లో మాజీ ఆర్మీ ఉద్యోగులు బోయపాటి సుధాకర్‌నాయుడు, ఆకు సుబ్బారావులు ఆవిష్కరించారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు యం.సజ్జన్‌రాజు, జిలాని బాషాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో దీన్ని ఆవిష్కరించారు. వివిధ వయసు కేటగిరిలకు చెందిన వారు 150 రూపాయలు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి ఈ పోటీలో పాల్గొనవచ్చని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు కుందుర్తి శ్రీనివాసులు, గౌరవాధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, సభ్యులు పాల్గొన్నారు.

## దగదర్తి గ్రామంలో పీర్ల ఊరేగింపు



**దగదర్తి, జులై 14 ప్రభాతవార్త** దగదర్తి గ్రామంలో మొహరం సందర్భంగా ఆదివారం పీర్ల ఊరేగింపు జరిగింది. ఈ ఊరేగింపు గ్రామంలోని వీధులలో సాగింది. ముస్లిం సోదరులు ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. కులమతాలకు అతీతంగా పీర్ల తిరునాళ్లను ఘనంగా నిర్వహించారు.

## నిత్యావసర వస్తువులు, బియ్యం వితరణ



**కావలి రూరల్, జులై 14 ప్రభాతవార్త** కావలి పట్టణ తుఫాన్‌నగర్‌లో క్యాన్సర్‌తో బాధపడుతున్న వెంకట శేషయ్యకు, పక్షవాతం కారణంగా బాధపడుతున్న ఆటో డ్రైవర్ షేక్ బాదుల్లాకు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు, బియ్యం అందజేశారు. దాతలు ఎఎస్ఐ మార్టూరు పరమేశ్వరి,ఆటో డ్రైవర్ తోట నరేష్‌ల సహకారంతో బాధితుల ఇళ్లకు వెళ్లి నిత్యావసర వస్తువులు, బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర మాట్లాడుతూ అనారోగ్యం కారణంగా మంచానికే పరిమితమైన బాధితులకు అండగా నిలిచిన దాతలు ఎఎస్ఐ యం.పరమేశ్వరి, తోట నరేష్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఇటువంటి అనారోగ్య బాధితులను ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాత తోట నరేష్, వారి పిల్లలు అర్షన్, యక్షితలు పాల్గొన్నారు.

## ఏలూరు ఎస్పీ నియామకంపై చుంచులూరు గ్రామస్తుల హర్షం



**మర్రిపాడు,జులై14,ప్రభాతవార్త** :మండలంలోని చుంచులూరులోని ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి వరకు విద్యాభ్యాసంగావించిన కొమ్మి ప్రతాప్‌శివకిషోర్ ఏలూరు జిల్లా ఎస్పీగా నియిమంచబడడంతో గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారి చిన్ననాటి గురువు కలిశెట్టి వెంకటరమణయ్య మాట్లాడుతూ కిషోర్ తండ్రి నారాయణ చుంచులూరు గ్రామంలో 10సంవత్సరాల పాటు ఉపాధ్యాయుడిగా పనిచేశాడని, కిషోర్ చిన్ననాటి నుంచి ఎంతో చురుగ్గా ఉండేవాడని ఎప్పటికైనా గొప్పస్థాయికి చేరాలనే దృఢసంకల్పంతో ఉండేవాడన్నారు.

## కోవూరులో ట్రాఫిక్ జామ్



**కోవూరు జూలై 14 ప్రభాతవార్త :** వెంకటేశ్వరపురంలో ఉన్న ఫ్లైఓవర్ బ్రిడ్జి తీవ్రమైన గుంతలు పడడంతో బుచ్చి వైపు నుంచి వచ్చే వాహనాలను, నెల్లూరు నుంచి బుచ్చికి వెళ్లే వాహనాలను కోవూరు మీదుగా మళ్లించారు. దీంతో అసలే ఆదివారం కావడంతో స్థానిక బజార్ సెంటర్‌లో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఒకవైపు పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరణ చేస్తున్నా బస్సులు , ఆటోలు, లారీలు తమ ఇష్టానుసారంగా వెళ్లడంతో ట్రాఫిక్‌కు పలు ప్రాంతాల్లో అంతరాయం ఏర్పడింది. కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ ప్రత్యేక చర్యలు తీసుకుని బజార్ సెంటర్‌లోనూ, ఇనమడుగు సెంటర్‌లోనూ సాలుచింతల సెంటర్‌లోనూ ప్రత్యేకంగా పోలీసులను ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరణ చేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ వెంకటేశ్వరపురం బ్రిడ్జి మరమ్మతుల పనులు పూర్తయ్యేందుకు కనీసం నెల రోజులు పడుతుందని అంచనా. దీనిని దృష్టిలో పెట్టుకుని పోలీసు ఉన్నతాధికారులు కోవూరుపై దృష్టి సారించి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అదనంగా పోలీసులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మైక్ కోసం పాఠశాల రిటైర్డ్ ఉపాధ్యాయుడు వితరణ



కోవూరు జూలై 14 ప్రభాతవార్త : కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేస్తూ ఇటీవల పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడు ఎస్ఎస్‌సీ దేవకుమార్ పాఠశాలకు మైక్ కోసం నిధులను పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయిని పి. ఝాన్సీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె దేవకుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని గీతా, తదితరులు ఉన్నారు.

## శరవేగంగా ఆలయ నిర్మాణ పనులు



కోవూరు జూలై 14 ప్రభాతవార్త : కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కనకదుర్గాదేవి ఆలయ పున: నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఆలయ నిర్మాణ కర్తలు దగ్గరుండి ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు. దాతల సహకారంతో ఈ నిర్మాణ పనులను మరింత పటిష్టంగా నాణ్యంగా తీర్చిదిద్దేలా ఆలయ నిర్మాణ కర్తలు ప్రత్యేక దృష్టి సారించారు. సాధ్యమైనంత త్వరలో ఈ నిర్మాణ పనులు పూర్తి చేసేలా దృష్టి పెట్టారు.

## వాహనదారులు పోలీసులకు సహకరించాలి




**కోవూరు జూలై 14 ప్రభాతవార్త :** వెంకటేశ్వరపురం పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఉన్న ఫ్లైఓవర్ బ్రిడ్జి మరమ్మతులకు గురి కావడం విధితమే. ఈ నేపథ్యంలో పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఈ బ్రిడ్జి గుండా ప్రయాణించే వాహనాలను రెండు మార్గాల గుండా వెళ్లేలా చర్యలు చేపట్టారు. పాత పెన్నా బ్రిడ్జి నుంచి బుచ్చి వైపు వెళ్లే వాహనాలను నేరుగా ఇనమడుగు సెంటర్ , సాయిబాబా గుడి కోవూరు ప్రధాన రహదారి మీదుగా వెళ్లేలా రూట్ మ్యాప్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఆర్టీసీ బస్టాండ్ నుంచి బుచ్చి వైపు వెళ్లే వాహనాలను ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం మార్గంలో బుచ్చికి వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. దీనికి సంబంధించి పాఠశాల , కళాశాల యాజమాన్యాలు తమ బస్సులను, అంబులెన్స్ . అగ్నిమాపకం వంటి ఎమర్జెన్సీ వాహనాలు కూడా ఈ విషయాన్ని సంబంధిత మార్గాల్లో వెళ్లాలని ఈ సందర్భంగా జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ తెలియజేశారు.

## ముమ్మరంగా జనసేన పార్టీ సభ్యత్వ నమోదు



**బుచ్చి జులై 14 ప్రభాతవార్త** జనసేన పార్టీ నాల్గోవిడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈనెల 18 నుండి 28 వరకు జరుగుతుందని మండల జనసేన అధ్యక్షులు దేపూరి . మాదవ్ తెలిపారు.బుచ్చిపార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఈ సభ్యత్వం ద్వారా కార్యకర్తలకు అనుకోని ప్రమాదం జరిగితే వారి కుటుంబానికి 5 లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి జనసేన కార్యకర్తల,అభిమానులు ఈ అవకాశాన్ని తప్ప కుండా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ప్రసాద్,సురేష్,సాయి, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## కావలి పట్టణ మీడియేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా చవల రామకృష్ణ



**కావలి, జులై 14 ప్రభాతవార్త** కావలి పట్టణ రియల్ ఎస్టేట్ మీడియేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా కావలి టిడిపి సీనియర్ నేత చవల రామకృష్ణ ఎంపికయ్యారు. కావలి తహశీల్దార్ కార్యాలయ వద్ద ఆదివారం రియల్ ఎస్టేట్ మీడియేటర్స్ అసోసియేషన్ ఎన్నిక జరిగింది. ఈ అసోసియేషన్‌లో 180 మంది పైచిలుకు సభ్యులు వున్నారు. అధ్యక్ష ఎన్నిక పోటీలో ముగ్గురు వ్యక్తులు నిలబడ్డారు. ఈ ఎన్నికలలో చవల రామకృష్ణ భారీ మెజార్టీతో విజయం సాధించారు. పట్టణంలోని పలువురు ప్రముఖులు, టిడిపి నేతలు చవల రామకృష్ణకు అభినందనలు తెలిపారు.

## ఎస్సి, బిసి బాలికల వసతి గృహాన్ని సందర్శించిన అధికారులు



**పొదలకూరు, జులై 14, ప్రభాతవార్త** జిల్లా కలక్టర్ ఆదేశాల ప్రకారం పొదలకూరు బిసి బాలికల వసతి గృహాన్ని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి వై. వెంకటయ్య, ఎస్సి బాలికల వసతి గృహాన్ని కూడా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వసతి గృహ విద్యార్థులు జ్వరం, వాంతులు, విరోచనాలు లేదా ఇతర ఏదైనా కారణంగా బాధపడుతుంటే వెంటనే అదే రోజు, ఆలస్యం చేయకుండా దగ్గరలో ఉన్న పిహెచ్‌సి లేదా సిహెచ్‌సిలో చేర్చి చికిత్స అందించాల్సిందిగా ప్రిన్సిపాల్‌లకు, ప్రధానోపా ధ్యాయులకు తెలిపారు. ప్రతి నెల ఒకసారి పిహెచ్‌సి, సిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ వారితో వసతి గృహంలో విద్యార్థులు అందరికీ హెల్త్ చెకాప్ చేయించాలని తెలిపారు. ఆయనతో పాటు సాంఘిక సంక్షేమ శాఖ నెల్లూరు ఉపసంచాలకులుగా వై. వెంకటయ్య ఉన్నారు.

## అక్టోబరు 18 నుంచి సింహపురి ఎక్స్‌ప్రెస్ రైళ్ళ వేళలలో మార్పు

**బిట్రగుంట, జులై 14 ప్రభాతవార్త** : సికింద్రాబాద్ నుండి గూడూరు మధ్య రాకపోకలు సాగించే సింహపురి ఎక్స్‌ప్రెస్ రైలు వేళలలో అక్టోబరు 18వ తేది నుంచి మార్పులు చేస్తున్నట్లు రైల్వే అధికారులు అధికారికంగా ప్రకటించారు. ప్రస్తుతం రాత్రి 11.05 గంటలకు సికింద్రాబాద్ నుండి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8.35 గంటలకు నెల్లూరుకు, 9.40 గంటలకు గూడూరుకు చేరుకుంటుంది. ఇకపై రైల్వే శాఖ తాజాగా సవరించిన వేళల మేరకు సికింద్రబాద్‌లో 10.05 గంటలకు బయలుదేరి ఉదయం 8 గంటలకు నెల్లూరు, 8.50 నిమిషాలకు గూడూరు చేరుతుందని అధికారులు వెల్లడించారు. కాగా సింహపురి రైలు వేళలు మార్చడం పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సవరించిన వేళలతో సక్రమంగా నిర్ణీత సమయానికి గమ్యానికి చేరుకునేలా రైల్వే అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## స్వచ్ఛత పక్వాడా కార్యక్రమం



బిట్రగుంట, జులై 14 ప్రభాతవార్త బోగోలు మండలం అల్లిమడుగు గ్రామంలో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ కృష్ణపట్నం 2 హైదరాబాద్ పైప్ లైన్ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ పైప్‌లైన్ మేనేజర్ యు.నరసింగరావు ఇంజనీర్ బీమ్లానాయక్‌లు పాల్గొని మాట్లాడారు.గ్రామాలు, నగరాలు, కార్యాలయాలు, వైద్యశాలలు చెత్తాచెదారంతో నిండిపోతున్నాయని వీటిని నిర్మూలించేందుకు ఈ నెల 1 నుండి 15 వరకు ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు స్వచ్ఛ భారత్ చేయడం కోసం అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

## ఉచితంగా సదరం సర్టిపికెట్ మంజూరు



డ్వలేటివారిపాలెం జూలై 14, ప్రభాతవార్త దివ్యాంగులకు అవసరమైన సదరం సర్టిపికెట్‌లు అర్హులందరికి ఉచితంగా మెడికల్ బోర్డు ఆధ్వర్యంలో ఉచితంగా అందచేయనున్నట్లు కందుకూరు ఏరియా వైద్యశాల ఆర్థోపెడిక్ డాక్టర్ కళ్యాణ్ తెలిపారు. ప్రతి సోమ,మంగళవారాలలో అంగవైకల్యాన్ని ధృవీకరణ నిమిత్తం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంలో దళారులను నమ్మిమోసపోవొద్దని డాక్టర్ కళ్యాణ్ తెలిపారు. ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరము లేదని అన్నారు. ఎవరైన ప్రలోభాలకు గురిచేస్తే వెంటనే 9182282021, 9010253128,8008553590ఈ పోన్‌నంబర్లకు తెలియచేయాలని ఆయన సూచించారు.

## రాపూరులో వసతి గృహాలు తనిఖీ చేసిన సోషల్‌వేల్ఫేర్ డిడి



రాపూరు,జూలై14ప్రభాతవార్త : రాపూరులోని ఇంటిగ్రేటెడ్ బాలుర వసతి గృహం, సోషల్‌వేల్ఫేర్ బాలికల వసతి గృహాన్ని ఆదివారం సాంఘిక సంక్షేమ శాఖ నెల్లూరు డిప్యూటీ కమీషనర్ వై.వెంకటయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు అందుతున్న ఆహర పదార్థల రోజు వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమీక్షించాలని అవసరమైతే ప్రభుత్వ వైద్యశాల వైద్యులను సంప్రదించాలన్నారు. వసతి గృహాల ప్రాంగణాలు ఎల్లప్పుడూ శుభ్రంగా వుండేలా చూడలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాన్నారు. అనంతరం విద్యార్థుల తల్లితండ్రులు,విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులు కష్టపడి చదువుకోని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బాలుర వసతి గృహం అధికారిణి బి. కామేశ్వరమ్మ, ఎస్సీ బాలికల వసతి గృహం అధికారిణి జె.స్వప్న,తదితరులున్నారు.

## అల్లూరులో మొహరం సందర్భంగా లంగరు కార్యక్రమాలు



**అల్లూరు, జులై 14 ప్రభాతవార్త** అల్లూరులోని స్థానిక తూర్పు మహ్మదీయపాలెంలో గల ఇమామ్ ఖాసీం పీర్ల చావిడి వద్ద మొహరం ప్రారంభమై 7వ రోజు సందర్భంగా లంగరు కార్యక్రమాలను భక్తులు వేడుకగా నిర్వహించారు. కోర్కెలు నెరవేరిన వారు ముస్లిం పెద్దలతో కలిసి మేళతాళాలతో గుర్రం మీద ఊరేగింపుగా పీర్ల చావిడి వద్దకు వచ్చి ప్రత్యేక ప్రార్దనలు నిర్వహిస్తారని ఈ కార్యక్రమాన్ని లంగరు కార్యక్రమం అంటారని తెలిపారు. నెలవొంక చూసిన ఏడో రోజు కోర్కెలు నెరవేరిన భక్తులు లంగరు కార్యక్రమాన్ని నిర్వహిస్తారని ముస్లిం పెద్దలు తెలిపారు. 9వ రోజు ఎంతో ప్రాధాన్యత గల మోపూరు పీరు మోపూరు నుండి అల్లూరుకు చేరుకుంటుందని తెలిపారు.

## టిప్పు స్వాతంత్ర సమరయోధుడు ఆనడం హేయం



నెల్లూరు, జులై 13, ప్రభాతవార్త – వైద్యం టిప్పు సుల్తాన్ స్వాతంత్ర సమరయోధుడు అని చెప్పడం హేయమని అది పచ్చి అబద్ధమని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్ రెడ్డి మండిపడ్డారు. ఆదివారం నగరంలోని రామ్మూర్తి నగర్‌లో ఉన్న బిజెపి జిల్లా కేంద్ర కార్యాలయంలో వంశీధర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో టిప్పు సుల్తాన్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని దీనిని భారతీయ జనతా పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. హిందువుల పట్ల అతి క్రూరంగా వ్యవహరించిన టిప్పు సుల్తాన్ లాంటి వ్యక్తి స్వతంత్ర సమరయోధుడు అని ఆయన గొప్ప వ్యక్తిని కొందరు చెప్పడం అత్యంత బాధాకరమన్నారు. ఈ నాటికి ఆయన దురాగతాలకు నిదర్శనంగా దేశంలో ఒక ప్రాంతంలో దీపావళి పండుగలు సైతం హిందువులు జరుపుకోరని దీనికి కారణం టిప్పు సుల్తాన్ జన్మదిన వేడుకలకు మతం మారని హిందువులను ఊచకోత కోయడం జరిగిందన్నారు. బిజెపి ఎప్పుడు ముస్లీంలను గౌరవిస్తుంది. దేశం కోసం త్యాగం చేసిన అబ్దుల్ ఆజాద్ అబ్దుల్ కలాం అదే విధంగా భారత రాష్ట్రపతిగా పనిచేసిన ఏపిజే అబ్దుల్ కలాం లాంటి దేశ భక్తుల బొమ్మలను నెల్లూరులో ఏర్పాటు చేస్తే తాము స్వాగతిస్తామని అన్నారు. అలా కాకుండా టిప్పు సుల్తాన్ లాంటి హిందూ ద్రోహి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామంటే ఒప్పుకునే ప్రశ్న లేదన్నారు. ఎందుకోసం భారతీయ జనతా పార్టీతో పాటు హింధూ సంఘాలు మమేకమై పోరాటం చేస్తాయని పేర్కొన్నారు. కమ్యూనిస్టుల ముసుగులో టిప్పు విగ్రహ రాజకీయం తగదని నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ ధ్వజమెత్తాడు. నెల్లూరు నగరంలో ఇటీవల టిప్పు సుల్తాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కొందరు కమ్యూనిస్టు ముసుగులో ప్రయత్నం చేస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లోనూ వారి ప్రయత్నాలను అడ్డుకుంటామన్నాడు. పథకం ప్రకారం అఖిలపక్షం పేరుతో కొందరు టౌన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో నెల్లూరులో టిప్పు సుల్తాన్ బొమ్మను ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఏర్పాటు చేస్తామనడం మంచిది కాదన్నారు. టిప్పు సుల్తాన్ దురాగతాలను తెలియజేస్తే చాలా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మరాఠా మలబార్ రాష్ట్రాల్లో టిప్పు సుల్తాన్ చేసిన యుద్ధం గురించి హిందువుల పని చేసిన ఆకృత్యాల పైన నెల్లూరు నగర ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. టిప్పు సుల్తాన్ విగ్రహాన్ని వ్యతిరేకిస్తున్న వారిపై లేనిపోని విమర్శలు చేయడం సామాజిక మాధ్యమాల్లో పలు రకాలుగా బెదిరించడం మంచిది కాదన్నారు. ప్రశాంతంగా ఉన్న నెల్లూరు నగరంలో కొందరు మత విద్వేషాలను రెచ్చగొట్టే రాజకీయం చేయాలని చూస్తున్నారని అన్నారు.ఈ మొత్తం వ్యవహారాన్ని పోలీసు యంత్రాంగం గమనించాలని జరుగుతున్న పరిణామాలపై జిల్లా ఎపోలీసు ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు గడ్డం విజయకుమార్ యరబోలు రాజేష్, యశ్వంత్ సింగ్ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహ నాయుడు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు యాకసిరి ఫణి రాజు పొట్లూరు శ్రీనివాసులు దాసరి ప్రసాద్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కరణం సుభాషిణి తదితర నాయకులు పాల్గొన్నారు.

## గుప్తనిధులకోసం పురాతన నాలుగుకాళ్ల మండపం ధ్వంసం





కలిగిరి, జూలై14, ప్రభాతవార్త;కలిగిరి మండలం వెలగపాడు పాత శివాలయంలో ఉన్నటువంటు పురాతన నాలుగుకాళ్లమండపాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఆలయ ధర్మకర్త రామక్రిష్ణ, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వెలగపాడు గ్రామంలో పురాతన శివాలయం ఉండేదన్నారు.కొంతకాలం తరువాత గ్రామం మరియొకచోటకు మారడం ఆలయంకూడా శిధిలావస్తల్లో పడిపోవడం జరిగిందన్నారు.అనంతరం కొత్తగా ఏర్పాటు చేసుకున్నగ్రామంలో నూతనంగా ఆలయ నిర్మాణం జరుగుతుందన్నారు. ఇది ఇలా ఉంటే రాజులకాలంలో నిర్మితమైన శివాలయం ఎదుట నాలుగుకాళ్ల మండపం మాత్రం పదిలంగా ఉండేదన్నారు. రాతికూసాలతో ఏర్పాటు చేసిన మండప చెక్కు చెదరకండా ఉండేదన్నారు.అయితే గతరెండు రోజులక్రితం ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు జెసిపి తీసుకువచ్చి మండపాన్ని ధ్వంసం చేశారని రామక్రిష్ణ తెలిపారు.గుప్తనిదులకోసమేఇలాంటి పనులు చేసినట్లు అనుమానిస్తున్నామన్నారు.ఇదేవిషయం పోలీసులకూ ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు.

## మరమ్మత్తులకు గురైన అన్నదాన కార్యక్రమ ఫర్నేచర్

### అల్లాడుతున్న సేవకులు - పట్టించుకోని అధికారులు



**డ్వలేటివారిపాలెం జూలై 14, ప్రభాతవార్త** మాలకొండ దేవాలయ అన్నదాన కార్యక్రమ ఫర్నేచర్ మరమ్మత్తులకు గురైంది.చాలా వరకు పాడైపోయింది. కొత్తపర్నేచర్ కొనలేదు.పాత పర్నేచర్‌ను రిపేరు చేయించలేదు.పాడైపోయిన మెటీరియల్‌తోనే కాలం గడుపుతున్నారు.దీంతో అన్నదాన కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగించడానికి నిర్వహకులు తీవ్రఇబ్బంది పడుతున్నారు.ప్రతిశనివారం మాలకొండలో భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ప్రతి శనివారం సుమారు 7నుంచి 10వేల మందిదాకా ఇక్కడ టేబులు బోజనం చేస్తుంటారు. ఇందుకోసం సుమారు 150టేబుళ్లు ఉన్నాయి.600కిపైగా కుర్చీలు,ఆహారపదార్దాలు ఉపయోగించే మొబైల్ వెహికల్స్ ఉనా న్నయి.వీటిని 2019లో ఓ దాత బహుకరించారు.వీటిని ఉపయోగించి భక్తులకు టేబుల్ భోజనానికి ఉపయోగిస్తున్నారు. ఇవి ప్రస్తుతం పాడైపోయాయి. టేబుల్స్‌కి కిందిబాగంలో కాళ్లు విరిగిపోయి బల్లలు ఒక పక్కకి ఒంగిపోయాయి.దీంతో ఇస్తరాకు వేసి అన్నం కూరలు పెట్టినపుడు ఒకపక్కకి వాలిపోతూ ఉంటాయి.దీనివలన భక్తులకు అసౌకర్యంగా ఉంది.సేవకులకు ఇబ్బందిగా ఉంది. వీటిని రిపేరు చేయించడమా లేదా కొత్తవి కొనుగోలు చేయడమా జరగాలి. ఈ విషయమై డీసీ కమీషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పాడైన కొన్ని బల్లలు రిపేరు చేయించానని, మాలకొండ స్వామికి డబ్బులుకు కొదువలేదు.ప్రతివారం సరాసరిన రూ.10లక్షలు ఆదాయం వస్తుంది.అన్నదాన విరాళంగా లక్షలాది రూపాయలు జమఅవుతాయి.మాలకొండ ఆలయం డిప్యూటీ కమీషనర్ స్దాయిగల ఆలయం. వాటిని ఖర్చుపెట్టే అధికారం స్దానిక అధికారులుకే ఉంది.లేదాఅనేకమంది దాతలు బహుకరించడానికి సిద్దంగా ఉంటారు. అవసరాన్ని పత్రికాపరంగా ప్రకటిస్తే దాతలు సైతం క్యూలో ఉంటారు.ఈ విషయమై అధికారులు మాట్లాడుతూ ఇప్పటికే కొన్ని బల్లలు రిపేరు చేయించామని, మిగిలిన వాటిని రిపేరుచేయించడంతోపాటు కొత్త బల్లలను సైతం కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఓ దాత సైతం సుమారు రూ.40వేలు విలువైన అధునాతన బల్లలు సరపరా చేయడానికి ముందుకు వచ్చారని త్వరలో కార్యరూపం దాలుస్తుందని డిప్యూటి కమీషనర్ శ్రీనివాసరావు తెలిపారు.

## టిడిపి సీనియర్ నేత తిరివీధి చేపట్టిన పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, జులై 14 ప్రభాతవార్త** టిడిపి సీనియర్ నేత, మాజీ ఎయంసి డైరెక్టర్ తిరివీధి ప్రసాద్ చేపట్టిన పాదయాత్రను కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రారంభించారు. కావలి కచ్చేరిమిట్టలోని శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిలో నిర్వహించిన పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. కచ్చేరిమిట్ట వెంకటేశ్వరస్వామి గుడి వద్ద నుండి కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి గుడి వరకు తిరివీధి ప్రసాద్ చేపట్టిన పాదయాత్రలో ఎమ్మెల్యే పాల్గొని ట్రంకురోడ్డు వరకు నడి చారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని, కావలి ఎమ్మెల్యేగా తాను గెలవాలని తిరివీధి ప్రసాద్, యువనాయకుడు భీమవరపు బాలజీలు పాదయాత్ర చేపట్టడం జరిగిందన్నారు. ఎటువంటి అవాంతరాలు తలెత్తకుండా పాదయాత్ర వెంకటేశ్వరస్వామి నామ స్మరణ మధ్య పూర్తి కావాలని కోరుకుంటున్నానన్నారు. ప్రకృతి కూడా వారికి సహకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, తటవర్తి వాసు, టిడిపి నాయకులు, కార్యకర్తలు,వైశ్య నేతలు, తిరివీధి అభిమానులు పాల్గొన్నారు. వామ్ మహిళా సభ్యులు పాల్గొన్నారు. **జబర్దస్త్ శాంతిస్వరూప్ పాదయాత్రలో...** తిరివీధి చేపట్టిన పాదయాత్రలో జబర్దస్త్ నటుడు శాంతిస్వరూప్ పాల్గొని అందరిని సంతోషపరిచారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి భారీ మెజార్టీతో గెలవాలని ప్రసన్న వెంకటేశ్వరస్వామికి తిరివీధి ప్రసాద్ మొక్కుకున్నాడన్నారు. ఈ మొక్కు తీర్చుకునేందుకు పాదయాత్ర చేపట్టారన్నారు. కావలికి పట్టిన చీకటి తొలిగి వెలుతురు వచ్చిందన్నారు. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అభివృద్ధికి పాటుపడుతూ మంచిపేరు తెచ్చుకుంటారన్నారు. ఈ పాదయాత్రలో పాల్గొనడం ఎంతో ఆనందంగా వుందన్నారు.

## జలవనరుల శాఖా మంత్రి నిమ్మలను కలిసిన కావలి ఎమ్మెల్యే



కావలి, జులై 14 ప్రభాతవార్త రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడును కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి (కావ్య కృష్ణారెడ్డి) నెల్లూరులోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి నిమ్మలను దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం మంత్రితో ఎమ్మెల్యే కావ్య ముచ్చటించారు. కావలి నియోజకవర్గంలోని నీటి పారుదల,నీటి వనరుల అంశాలను, పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కావలి నియోజ కవర్గ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కావ్య కోరారు. మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సోమశిల జలాశయాన్ని పరిశీలించారు.

## చెమిడిదపాడు ఆంజనేయస్వామి ఆలయానికి 2,200 శ్రీరామనామ ఇటుకలు



**కావలి, జులై 14 ప్రభాతవార్త** చెమిడిదపాడు ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణం కోసం కావలి శ్రీ ప్రసన్న వెంకటేశ్వర భజన మండలి బృందం 2 వేల 200 ఇటుకలపై శ్రీరామనామం రాసి ట్రస్ట్ అధ్యక్షుడు ఆలూరు వెంకట హనుమంతరావుకు ఆదివారం అందజేశారు. శ్రీరామ భక్త భవిష్యత్ బ్రహ్మశ్రీ పంచముఖ ప్రసన్న ఆంజనేయస్వామి వారి ఆలయం, శ్రీరామనామ ధ్యాన మందిర నిర్మాణం కోసం కావలి శ్రీ ప్రసన్న వెంకటేశ్వర భజన మండలి బృందం ఆధ్వర్యంలో ఇటుకలు అందజేశారు. ఆలయ నిర్మాణానికి గొల్ల పద్మావతి సూచన మేరకు భక్తులందరూ శ్రీరామనామం జపిస్తూ శ్రీరామనామం ఇటుకల మీద రాసి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ అధ్యక్షుడు హనుమంతరావు మాట్లాడుతూ ఇప్పటి వరకు 14 వేల ఇటుకలపై శ్రీరామనామం రాసి భక్తులు అందజేశారన్నారు. కావలిలో 150 మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని 2 వేల 200 ఇటుకలను ఆలయానికి అందజేశారన్నారు. ఇటుకలతో పాటు 3 వేల రూపాయి విరాళం కూడా భజన మండలి బృందం అందజేసిందన్నారు. కావలి ఈ భజన మండలికి సీతారామ లక్ష్మణ భరత శత్రుఘ్న సమేత శ్రీ సువర్చలా పంచముఖ ఆంజనేయస్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా వుండాలని ఆయన తెలిపారు.

## సింగపేటలో దొంగతనం



**అల్లూరు, జులై 14 ప్రభాతవార్త** అల్లూరు నగర పంచా యతీ పరిధిలోని సింగపేట గ్రామంలో శనివారం అర్ధ రాత్రి వెంకట రమణమ్మ ఇంట్లో మారుతాళాలు ఉపయో గించి దొంగలు 2 లక్షలు నగదు, 25 సవర్ల బంగారు చోరీకి పాల్పడ్డారు. సంఘటన స్థలాన్ని కావలి డిఎస్పీ వెం కట రమ ణ, సిఐ నాగభూషణం, ఎస్ఐ శ్రీనివాసరెడ్డిలు క్లూస్‌టీం, డాగ్ స్క్వాడ్‌తో పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ వెంకట రమణ మాట్లాడు తూ బాధితు రా లు వెంకట రమణమ్మ ఇంటి బయట పంచలో నిద్రి స్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు మారు తాళాలు ఉప యోగించి ఇంటి తలుపులు తెరిచి బీరువాలోని 2 లక్షలు నగదు, 25 సవర్ల బంగారం చోరీ చేసినట్లు బాధితురాలు ఫిర్యాదు చేసిందని తెలిపారు. త్వరలో దొంగలను పట్టుకుంటామని ఆయన తెలిపారు.

## రామానాయుడిని మర్యాదపూర్వకంగా కలిసిన రవిచంద్ర



**నెల్లూరు, జులై 14, ప్రభాతవార్త - వైద్యం** నగరంలోని ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని ఆదివారం మర్యాదపూర్వకంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ కలిశారు.రామానాయుడుకి శాలు వాకప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేసి సన్మానించారు. అనంతరం మంత్రితో బీద రవిచంద్ర పలు విషయాలపై చర్చించాడు.

## ఘనంగా వీబీఆర్ జన్మదిన వేడుకలు



నెల్లూరు టౌన్, జులై 14, ప్రభాత వార్త బాలాజీ నగర్‌లోని గీతామాయి ఆశ్రమంలో వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా టిఎన్ఎస్ఎఫ్ మాజీ నగర అధ్యక్షులు ఎస్‌పి సిరాజ్, బాలాజీ నగర్ ఎనిమిదో డివిజన్ టిడిపి నాయకులు ఎస్డి గయాజ్ ఆధ్వర్యంలో వృద్ధులకు పళ్ళు బ్రెడ్లు పంపిణీ చేశారు. అలాగే నారాయణ విద్య సంస్థలకు రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ అయిన విబిఆర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని మరి రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ ఆశీస్సులతో మరెన్నో పదవులు అవరోధించాలని ఆటో నారాయణ విద్యా సంస్థలకు ఇటు తెలుగుదేశం పార్టీకి బలోపేతం చేయాలని కోరుకుంటూ ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పై కార్యక్రమంలో ఇర్ఫాన్ రెహ్మాన్ సర్దార్ అల్లా బక్ష, అబ్దుల్ హాలిద్ సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కబ్జా చేసిన ఉద్యోగులు

### కఠిన చర్యలు లేకపోవడంతో ఆజమాయిషి చేస్తున్న మాఫియా



**ఉదయగిరి,జులై 14,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉదయగిరి లోని కొన్ని కొండాయపాలెం పంచాయతీ లో భూముల ఆక్రమణ నిరభ్యంతరంగా జరుగుతున్న ఎలాంటి చలనం లేకుండా రెవెన్యూ శాఖ అధికారులు నామమాత్రపు చర్యలతో చేతలు దులుపుకోవడం ప్రజల్లో రకాల అనుమానాలకు తావిస్తుంది.కొన్ని సంవత్సరాల నుండి విశ్రాంతి ఉద్యోగి కబంధహస్తాలలో వందల ఎకరాలు ఉన్న కూడా ఒక కుటుంబానికి ఐదు ఎకరాలకు మించి ఉండకూడదు అనే ప్రభుత్వ నిబంధనను సైతం తుంగలో తొక్కి కుటుంబ సభ్యులకు బంధువులకు తన కను సన్నల్లో నడిచే వారికి అప్పనంగా ఎకరాలకు ఎకరాలు రికార్డులను తారుమారు చేసి కోట్ల రూపాయల విలువైన భూములను కాజేశారు అంటే అతనికి ఎవరు సహకరించారు అతిన వెనుక ఎవరో నిలబడి ఈ భూ కబ్జాలకు తెర లేపారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు క్షణంగా విచారించి కఠిన చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. పేదవాడికి సెంటు భూమి ఇవ్వటానికి నిబంధనలు అడ్డు వస్తాయని చెప్పే అధికారులు వందల ఎకరాల భూమిని ఒక వ్యక్తి తన బంధ హస్తాలతో చిక్కించుకొని లక్షలలో అమ్ముకొని జల్సా జీవితాన్ని గడుపుతూ రెవెన్యూ శాఖ అధికారులకు సవాలు విసురుతున్నారు.ఉదయగిరి మండలం కొండయపాలెం 526/6-7-8-9 మరియు 907/1-2 మరియు 914/1-2-3 సర్వే నెం 965/1.967/2,968/1,973/14.984/1,990/1 సర్వే నెం 1054/2 మరియు సర్వే నంబర్ 1048,1040, 1050 ,1052,1053 లలో తన కుటుంబ సభ్యుల పేరు మీద భార్య కుమార్తె అల్లుడు మనవడు మనవాళ్ల మీద కూడా ఎక్కించుకొని నియమ నిబంధనలు తనకు గాని తన కుటుంబాన్ని కానీ చల్లవనే రీతిలో ఆయన చేస్తున్న ఆగడాలకు అంతే లేకుండా పోయిందని స్థానికులు ఆరోపించారు.ముఖ్యంగా 128 2/1 అనే సర్వే నెంబర్ లోని 80 సెంట్లు భూమి నేడు కోట్ల రూపాయల విలువ చేసే నివేశ స్థలాల మధ్య ఉండడం గమనార్హం.ఈమె ఒక ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి ఈ మండలం కాకుండా బుచ్చి ప్రాంతంలో ఉన్న ఈమె పేరు మీద పట్టా ఉండడం ఆ విశ్రాంతి ఉద్యోగి చలువే.ఆ విశ్రాంతి ఉద్యోగి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అందరికీ ఒకే రోజు అనగా 20/11/1992 మరియు 12/11/1991 సంవత్సరంలో ప్రత్యేకంగా ఉన్నతాధికారులు ఒకేసారి పట్టాలు ఇచ్చారని ఆయన తెలపడం కొసమెరుపు. ఒక కుటుంబానికి 5 ఎకరాఉల మించి ప్రభుత్వ భూమి ఉండకూడదు అనే నిబంధనలు ఉన్నప్పుడు ఒకే కుటుంబంలో దాదాపు 80 ఎకరాల భూమిని ప్రభుత్వం వారికి ఏ నిబవధనలకు లోబడి మంజూరు చేసిందో తెలియకుండా ఉందని పలువురు రైతులు ప్రశ్నించుకుంటున్నారు.ఉదయగిరి నుండి సీతారామపురం వెళ్లే రహదారికి పక్కనే ఈ భూములు ఉండడం హైవేగా రూపాంతరం చెందిన తర్వాత భూములకు అమాంతం రేట్లు పెరిగిపోయి ఈ మధ్య వారం రోజుల క్రితం తెలంగాణలో స్థిరపడిన ఒక వ్యక్తికి ఎకరా ఐదు లక్షల చొప్పున 30 ఎకరాలు అతనికి విక్రయించాడని స్థానికులు తెలిపారు.ఈ క్రమంలో భూమిని చదును చేసుకున్న కొనుగోలుదారుడు పలు రకాల రెవెన్యూ శాఖ పరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని సమాచారం.నెల్లూరు జిల్లాకు వచ్చిన కొత్త కలెక్టర్ వారు ఉదయగిరి అక్రమ భూ దందా మీద లోతైన పరిశీలన చేయించినట్లయితే కొన్ని వందల ఎకరాల భూముల బాగోతం బయటకు వచ్చే అవకాశం ఉందని ఆశపడుతున్నారు.ఈ మధ్యకాలంలో ఉదయగిరి చుట్టూ వచ్చిన హైవేల రహదారుల వలన భూముల విలువ అమాంతం పెరిగి బలహీనుల భూములను బలవంతులు ఆక్రమించికొని తమ బీనామీల పేర్ల మీద ఆధీనంలో ఉంచుకున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.రెవెన్యూ శాఖ అధికారులు నిబద్ధతో కఠిన చర్యలు చేపట్టినట్లయితే భూ బకాసురులు మరింత మంది బయటకు వచ్చే అవకాశం ఉందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఉదయగిరి ప్రాంతంలో జరిగిన భూ అవకతవకల మీద రెవెన్యూ అధికారి మాట్లాడుతూ సమగ్రమైన విచారణ చేపట్టి ఉన్నత అధికారులకు తెలియజేస్తామని అధికారులు సూచనల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

# ఇరిగేషన్ మంత్రి దృష్టికి కోవూరు ఇరిగేషన్ సమస్యల చిట్టా

### విన్నవించిన కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



**కోవూరు జూలై 14 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంకు సంబంధించి సాగునీటి కాలువలకు మరమ్మతులు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదివారం జిల్లాకు వచ్చిన ఇరిగేషన్ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకువచ్చారు. రెండేళ్లకు ముందు పెన్నానదికి వరదలు వచ్చి ఇందుకూరుపేట మండలం పల్లిపాడు ఆశ్రమం వద్ద ధ్వంసమైన కరకట్టలను రిటైనింగ్ వాల్స్ నిర్మాణం ద్వారా పటిష్టపరచవలసిందిగా ఈ సందర్భంగా మంత్రిని కోరారు. అదేవిధంగా గంగపట్నం, పల్లిపాడు బ్రిడ్జి, వవ్వేరు వద్ద కనిగిరి రిజర్వాయర్‌కు సంబంధించిన మరమ్మతులు, బుచ్చిరెడ్డిపాలెం మండలం రెడ్డిపాలెం వద్ద పైడేరు ఎస్కేప్ కెనాల్, వవ్వేరు ఈస్టర్న్ కెనాల్ మరమ్మతులకు సంబంధించిన సమగ్ర నివేదికను మంత్రికి అందజేశారు. అదేవిధంగా కోవూరు మండల పరిధిలోని పోతిరెడ్డిపాలెం హైలెవల్ కెనాల్, పడుగుపాడు సమీపంలోని నక్కలమిట్ట కాలువ, లేగుంటపాడు సదరన్ కెనాల్స్‌పై దెబ్బతిన్న కల్వర్టులు, తదితర మరమ్మతులకు సంబంధించిన వివరాలను ఈ సందర్భంగా ఆమె మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. నియోజకవర్గ పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం, కోవూరు, కొడవలూరు, విడవలూరు, ఇందుకూరుపేట మండలాల్లోని సాగునీటి కాలువల దుస్థితిని గత ప్రభుత్వం పట్టించుకోలేదని వాటికి సంబంధించి ఇరిగేషన్ అధికారుల ద్వారా అంచనాలు వేయించి మంత్రికి గణాంకాలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కోవూరు నియోజకవర్గంలో పూర్తిగా దెబ్బతిన్న సాగునీటి కాలువలను పునరుద్ధరించాలంటే రూ. 20 కోట్లు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో సాగునీటి కాలువల్లో గుర్రపుడెక్క, గడ్డి తొలగింపు, పూడికతీత లాంటి పనులు చేయకపోవడంతో నీటి పారుదలకు ఆటంకంగా ఉన్న విషయాన్ని కూడా ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని సాగునీటి కాలువల్లో పూడికతీత, గుర్రపుడెక్క తొలగింపు పనులకు సంబంధించి 736.86 లక్షల రూపాయలు అవసరమవుతాయని ఇరిగేషన్ నిపుణుల నివేదికను కూడా ఎమ్మెల్యే మంత్రికి అందజేశారు. గత నాలుగేళ్ల నుంచి మలిదేవి ఆధునీకరణ పనులు నత్తనడకన సాగుతున్నాయని, ప్రస్తుతం 50శాతం మాత్రమే పనులు పూర్తయ్యాయని, త్వరితగతిన ఆ పనులు పూర్తి చేసి డెల్టా ప్రాంత రైతులను ఆదుకోవాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ముదివర్తిపాలెం వద్ద పెన్నానదిపై నిర్మాణంలో ఉన్న కాజ్‌వే నిర్మాణానికి నిధులు కేటాయించి త్వరగా పూర్తయ్యేలా చూడాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఎమ్మెల్యే చెప్పిన విన్నపాలు విన్న మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించి సాగునీటి పరంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఇరిగేషన్ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పుష్పగుచ్ఛంతో అభినందించారు.

## అనన్య హాస్పటల్ ఆద్వర్యంలో మెగా ఉచిత వైద్యశిబిరం




**బుచ్చి జులై 14 ప్రభాతవార్త** సంగం మండలం దువ్వూరు గ్రామంలోని సత్యం జీ లేఔట్‌లోబుచ్చిరెడ్డిపాళెంకి చెందిన అనన్య డయోబెటిక్ అండ్ జనరల్ క్లీనిక్ ఆద్వర్యంలో డాక్టర్ కామాక్షయ్య ఎంబిబిఎస్,ఎఫ్ డయాబిటిక్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరు కాచి చల్లార్చిన నీరు త్రీసుకోవాలని, దోమతెరలు వాడాలని, ఆహారం వేడిగా ఉన్నప్పుడు తినాలని ఆయన సూచించారు. తమ హాస్పటల్ ఆద్వర్యంలో ప్రతి వారం ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించినున్నట్లు తెలిపారు.బుచ్చిరెడ్డిపాళెంలో తమ వైద్యశాల 24 గంటలు ఉంటుందని ఆయన తెలిపారు. పిజిషియన్ డాక్టర్ మధు ఎం.డి అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు.ప్రతి నెల మూడో ఆదివారం డాక్టర్ భార్గవి గుండెవ్యాధినిపుణులు ఉదయం నుండి మధ్యహ్నం 2 గంటల వరకు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. ప్రజలు యూట్యూబ్‌లు చూసి సొంత వైద్యం చేసుకోవద్దని ఆయన సూచించారు.ఈకార్యక్రమంలో సిబ్బంది సుప్రజ,కామాక్షి, ఆసీఫ్, లిఖిత, శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.సుమారు వంద మందికి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు.

## మంత్రి నిమ్మలను కలిసిన అజీజ్



**నెల్లూరు, జులై 13, ప్రభాతవార్త - వైద్యం** నెల్లూరు జిల్లాలోని సోమశిల, కండలేరు జలాశయాల సందర్శనకు విచ్చేసిన రాష్ట్ర జనవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిర్మల రామానాయుడును ఆది వారంనగరంలోని ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో మర్యాద పూర్వ కంగా కలిసిన నెల్లూరు పార్లమెంట్ టిడిపి అ ధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ కలిశారు.

## ప్రారంభమైన శ్రీ కలిగిరమ్మతల్లి తిరుణాళ్లు





కలిగిరి, జూలై14, ప్రభాతవార్త;బక్తుల కొంగుబంగారంగా వెలసిల్లుతున్న శ్రీ కలిగిరమ్మ తిరుణాళ్లు ఆదివారం ప్రారంభమైనాయి.బక్తులపాలిట విలవేల్పుగా విరిజిల్లుతున్న కలిగిరమ్మ తిరుణాళ్లు అత్యంత భక్తి శ్రద్దలతో, ప్రత్యేక పూజలతోప్రరంభమైనాయి. పూజల అనంతరం గ్రామపెద్దలు ఆలయ పెద్దలతో కలసిసుడిమాను తెచ్చు కార్యక్రమం జరిగింది. సాయంత్రం 5గంటలనుండి సుడిమాను ప్రతిష్టించే కార్యక్రమం జరగగా ఈకార్యక్రమానికి చుట్టుపక్కలనుండి ప్రజలుఅదిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం అమ్మవారికి ప్రీతి పాత్రమైన బుల్లిఆవులు ఇలిపేకార్యక్రమం జరిగింది. రాత్రికి సాంస్కృతిక నిర్వహించారు.




## అట్టహాసంగా జనసేన పతాకావిష్కరణ



నెల్లూరు,జులై14 ప్రభాతవార్త-విద్య రూరల్ పరిధిలోని కందమూరు గ్రామ జనసైనికులు ప్రసాద్, మస్తాన్, ప్రసాద్‌ల ఆధ్వర్యంలో జనసేన పార్టీ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తమ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయటమే లక్ష్యంగా జెండా ఆవిష్కరణలను చేపటడ్డం జరిగిందన్నారు. ఎన్‌డిఏ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత జిల్లాలో ఏగురవేసిన మెట్టమెదటి పార్టీ జెండా కందమూరులో అని పేర్కొన్నారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో వైకాపా ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతంలోని పాటశాలల సమస్యలు, రోడ్ల సమస్యలపై పోరాడి సాధించటం జరిగిందని గుర్తుచేశారు. రానున్న రోజుల్లో ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణలను చేపట్టనున్నామని, అలాగే రూరల్‌లో హ్యాట్రిక్ సాధించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి దృష్టికి రూరల్‌లోని అనేక గ్రామాల సమస్యలు తీసుకువెల్లి పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి విజయోత్సవ ఆనందాన్ని పంచుకున్నారు. పార్టీ నాయకులు శ్రీపతి రాము, సుధామాదవ్, సురేష్, మస్తాన్, శేఖర్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్దీపాల వెలుగులో సాయి మందిరం



**కోవూరుజూలై 14 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయిబాబా మందిరంలో గురుపూర్ణిమమహోత్సవాల సందర్భంగా22వ గురు పూర్ణిమ సప్తాహ మహో త్సవాల్లో భాగంగాఆదివారం జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయి మందిరాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలం కరించారు.

